


**పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులు ఆపాలి : సిపిఐ**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 20 జూన్ , 2025 | పేజీలు : 06

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు

## భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ప్రజాపక్షం/మోతె:** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం జోడేద్దులా పరిగెడుతున్నాయని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మోతె మండల విభాళాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడినదని ఆర్ధిక సమస్యలు ఎదురైనా ప్రజలకి సొంత ఇంటి కల నేరవేర్చాలని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరానికి 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే రోజుల్లో మొత్తం 20 లక్షల ఇండ్లు నిర్మించి వచ్చే ఎన్నికల నాటికి ఇండ్లులేని వారు లేకుండా చేసేందుకు ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మిస్తుందని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. విభాళాపురం గ్రామంలో 146 ఇండ్లు మంజూరు చేయగా 74 ఇండ్ల పనులు మొదలు పెట్టి వివిధ దశలలో కొనసాగుతున్నాయని, మిగిలి వారు కూడా త్వరగా పనులు మొదలు పెట్టాలని, ఇందిరమ్మ ఇల్లు పేదవాడికి ఉపయోగపడేలా ఒక వంట గది, ఒక టాయిలెట్‌లతో కలిపి 400600 చదరపు అడుగుల్లో నిర్మించాలని సూచించారు. బేస్‌మెంట్ పూర్తి అవ్వగానే లక్ష స్లాబ్ లెవల్ వరకు గొడలు పూర్తి అవ్వగానే లక్ష, స్లాబ్ పూర్తి అవ్వగానే రెండు లక్షలు మొత్తం ఇల్లు పూర్తి అవ్వగానే గృహప్రవేశం నాటికి లక్షా రూపాయలు, మొత్తం ఐదు లక్షల రూపాయలు నాలుగు విడతలుగా ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్‌లో డబ్బులు పడుతాయని తెలిపారు. ఇది ఆరంభం మాత్రమేనని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొనసాగుతుందని, ఎవరికి ఇల్లు రాలేదని అభద్రతకి గురికాకుండా ఉండాలన్నారు. జంపాల పద్మ, జానమ్మ స్లాబ్ లెవల్ గొడలు పూర్తి అయిన ఇండ్లను పరిశీలించి రెండు విడతల్లో రెండు లక్షలు వచ్చినయా అడగ్గా ఒక లక్ష వచ్చాయని, మరో లక్ష కోసం ఆన్‌లైన్ చేశామని సోమవారం లోపు మంజూరు అవుతాయని అధికారులు మంత్రికి వివరించారు. బేస్‌మెంట్ పూర్తియిన మాద బిక్షమమ్మ ఇంటిని పరిశీలించి లక్ష రూపాయల వచ్చాయి అని అగడ్డా హ వచ్చాయి సార్ అని తెలిపారు. అలాగే స్లాబ్ పూర్తయిన పనస శ్రీలత ఇంటిని పరిశీలించి 4లక్షలు వచ్చాయా అని అడగగా వచ్చాయిసార్ అని సంతోషంగా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకి ఇసుక నాణ్యతతో సరఫరా చేయాలని ఇసుకను దుర్వినియోగం చేయకూడదని సూచించారు. గత పాలకులు పదేండ్లు ఒక్క ఇల్లు, రేషన్‌కార్డు ఇవ్వకుండా కాళేశ్వరం పేరుతో కమిషన్లు తీసుకుని పదేండ్ల కాలంలో 8.19 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి మీరు ఎన్నుకున్న ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి పనులు కొనసాగిస్తూ ప్రతినెల అసలు కొంచెం వడ్డీ కలిపి 6500 కోట్ల రూపాయలు చెల్లిస్తున్నామని తెలిపారు. గత పాలకులు అహంకారంతో ధరణి పేరుతో సామాన్య రైతాంగాన్ని



ఇబ్బంది పెట్టడంతో ప్రజల వారిని, ధరణని బంగాళఖాతంలో కలిపారని అన్నారు. ధరణి అనే దరిద్రాన్ని తొలగించుకుని భూ భారతి చట్టం 2025 రైతులకి చుట్టంగా భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం లభించేలా నిపుణులు అధికారులు ప్రజల సూచనలతో రూపొం దించడం జరిగిందని తెలిపారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారిగా విభాళాపురం గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చాలా 146 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి, నేడు సుమారుగా ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టిన 74 మంది ఇంటి లబ్ధిదారుల కుటుంబాలకు బట్టలు పెట్టినందుకు ప్రజలందరి తరుపున మంత్రి శ్రీనివాసరెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణుమాదవరావు, హౌసింగ్ పిడి ధర్మారెడ్డి, తహసిల్దార్ వెంకన్న, ఎంపీడీవో అంజనేయులు, హౌసింగ్ ఎఇ నాగరత్తమ్మ, కార్యదర్శి సురేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వేనెంబర్ 518 రైతులు ఆర్‌డిఒకు వినతి

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** రాయగిరి రెవెన్యూ పరిధిలోని భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా 518 సర్వే నెంబర్ రైతులందరూ ఆర్డీవో, ఎమ్మార్వోకి వినతి పత్రం అందజేసి వారి గోడును వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50 సంవత్సరాల పైబడి సాగు చేస్తూ పంటలు పండిస్తూ పాత పాసు పుస్తకాలు పొంది జీవనం కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ధరణి పోర్టల్ వచ్చిన నాటి నుండి నూతన పాస్ బుక్కులు పొందలేక ప్రస్తుత భూభారతిలోనైనా మాకు న్యాయం చేస్తారని ఎదురు చూసినాము కానీ ఇప్పటికీ మాకు న్యాయం జరగలేదని తెలిపారు. కోర్టు కేసులో ఉందని ప్రభుత్వ అధికారులు మాకు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించకుండా ఎన్నో ఏళ్ల నుండి భూమిని సాగు చేస్తున్న మాకు నూతన పాసు పుస్తకాలు ఇవ్వకుండా నాన్న ఇబ్బందులు పడుతున్న మమ్మల్ని ఆదుకొని ప్రభుత్వం నూతన పాస్ బుక్కులు మంజూరు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నీల పోశెట్టి గౌడ్, ముద్దసాని ఆశయ్య, ముద్దసాని రాములు నీల ఓంప్రకాష్ గౌడ్, నీల పోశెట్టి జెమిని, చుక్కల శంకరయ్య, చుక్కల దుర్గయ్య శంకర్, శెట్టి గోపాల్, శెట్టి శ్రీకాంత్ నీల సంజీవ, నీల శంకర్, నీల ఆంజనేయులు నీల సాయిబాబా, బబ్బూరి సుధాకర్ బబ్బూరి సురేష్, బబ్బూరి శంకర్, కోట పోశయ్య బబ్బూరి దుమ్ము, కోట కిష్టయ్య దశరథ, పబ్బాల రమేష్ పబ్బాల తులసీదాస్, ఎశబోయిన మల్లేష్ వల్లాల లింగయ్య, ఏశబోయిన శ్రీశైలం, మాటూరు శంకర్, కోట లక్ష్మ య్య శెట్టి పరమేశ్, నీల భరత్ చుక్కల అశోక్ పాల్గొన్నారు.



## జిల్లాలో రైతు భరోసా రూ. 516 కోట్ల జమ



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి:** జిల్లాలో గురువారం నాటికి రైతు భరోసా కింద జిల్లాలోని 4 లక్షల 75 వేల మంది రైతుల బ్యాంకు ఖాతాలలో 516 కోట్ల రూపాయలు జమ అయినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. రైతు భరోసా కింద నల్గొండ జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధికంగా నిధులు వచ్చాయని, మొత్తం 5 లక్షల 65 వేల 803 మంది రైతులకు 738 కోట్ల 67 లక్షల 60 వేల రూపాయలు వచ్చినట్లు ఆమె తెలిపారు.రైతు భరోసా కింద రైతుల బ్యాంకు ఖాతాలలో జమ అయిన మొత్తాలను రైతులు ఎరువులు ,వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ పనులకువినియోగించాలని కోరారు. అలాగే కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందిన రైతులు ఈ నెల 20( శుక్రవారం) లోగా రైతు భరోసా కై దరఖాస్తు చేసుకోవాలని ,ఇందుకుగాను బ్యాంకు పాస్ బుక్ ,పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను రైతు వేదికలలో ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు భరోసా కై కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులనుండి వచ్చిన దరఖాస్తులను శుక్రవారం రాత్రి 8 గంటల లోపు ఆన్ లైన్ డేటాను పూర్తి చేయాలని, ఈ విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## గురుకుల డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ లోని మహాత్మా జ్యోతిబా పూలే పురుషుల గురుకుల డిగ్రీ కళాశాలలో డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్స్ ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ మాధవిలత తెలిపారు.ఖాళీల వివరాలు బి ఏ 36,బీ.కామ్ 73, బి జడ్ సి 38, బి జడ్ జీ 40 ఎంపీజీ 40,ఎంపీసీ 40 ఎంపిసిఎస్ 38 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ఇంటర్ లో 50 శాతం మార్కులతో మార్చి, 2025 విద్యా సంవత్సరంలో పాసైన విద్యార్థులు అర్హులని. అడ్మిషన్స్ ప్రక్రియ ఈనెల 20 నుండి 25 వరకు కొనసాగుతుందని ఆసక్తి గల విద్యార్థులు. తమ పదవ తరగతి ఇంటర్ మెమోలతో పాటు, టిసి కుల, ఆదాయ ధృవీకరణ పత్రములతో పాటు స్టడీ కండక్ట్ అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు మూడు సెట్ల జిరాక్స్ తో నేరుగా కళాశాలలో సంప్రదించాలని తెలిపారు. వివరములకు క్రింది ఫోన్ నెంబర్లు 9640811664,9642046006, సంప్రదించాలని తెలిపారు.




## ఐఐటి విద్యార్థికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకొని ఐఐటి భువనేశ్వర్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో సీటు సాధించిన ఇంద్రావత్ చందర్‌కి గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్. నాగేశ్వర్‌రావు తోటి ఉపాధ్యాయులతో కలిసి అతనికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగ ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కార్పొరేట్ సంస్థలతో ఏ మాత్రం తగ్గకుండా విద్యార్థులకు నాణ్యమైన బోధన చేస్తూ ఉత్తమ ఫలితాలను సాధించడానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : కళ్యాణ లక్ష్మి పేదలకు వరం అని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండల కేంద్రంలో రైతు వేదికలో జరిగిన అడ్డగూడూరు మండలం సంబంధించిన కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కుల పంపిణీకి ముఖ్య అతిథులుగా విచ్చేసి 92 మందికి మొత్తం రూ.92,10,672 చెక్కుల పంపిణి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మనగోటి జోజి, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## యూనిటీ ఫార్మసి కళాశాలలో ప్రాంగణ నియామకాలు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం శివారులోని రాయగిరి గ్రామంలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో గురువారం చివరి సంవత్సరం విద్యార్థులకు ఎంఎస్ఎన్ లాబరేటరీ ప్రాంగణ నియమాకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించినారు. ఇట్టి ప్రాంగణ నియమ కాలలో 16 మంది చివరి సంవత్సరం విద్యార్థులు ఎంపికైనారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ పి.గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, ప్రాంగణ నియమకాలలో ఎన్నికైన విద్యార్థిని విద్యార్థులను అభినందించినారు. కళాశాల ఏవో సునీత, డాక్టర్ మోహిని, ఇస్మాయిల్, అనిత, రాజీవ్, ప్రియాంక, అమర్నాథ్, నాగరాజు, ఎంఎస్ఎన్ హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ బృందం పాల్గొన్నారు.



## ఆయిల్‌పామ్ తోటల సాగుతో నెలసరి ఆదాయం

**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** దీర్ఘకాలం పంటైన ఆయిల్‌ఫామ్ తోటలను సాగుచేసి నెల నెల ఆదాయం పొందాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి తీగల నాగయ్య అన్నారు. గురువారం పిన్నాయిపాలెం గ్రామంలో మాదగోని రమేష్ వ్యవసాయ క్షేత్రంలో నూతనంగా ఆయిల్‌ఫామ్ సాగు చేస్తున్న సందర్భంగా మేఘ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా ఆయిల్‌ఫామ్ మొక్కను నాటే కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసినట్లయితే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చునని అన్నారు. ఆయిల్ ఫామ్ తోట నాటిన నాల్గవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుందని తెలిపారు. ఆయిల్‌ఫామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు. ఎరువులు, అంతర పంటల యాజమాన్యానికి ఒక




ఎకరానికి రూ.4200 చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రొత్సాహకంగా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు. ఆసక్తి గల రైతులు ఉద్యానశాఖ అధికారులకు దరఖాస్తు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్‌ఫామ్ కంపెనీ తెలంగాణ డివిజనల్ మేనేజర్ బి.యాదగిరి, మేనేజర్ జె.హరిష్, జూనియర్ మేనేజర్ శశికుమార్, ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్, క్షేత్రసహాయకులు యానాల సుధాకర్ రెడ్డి, కాషాయ్య, సుధాకర్, డ్రిప్ ప్రతినిధి మోహన్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

## పట్టణాభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** పట్టణాభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతొందని, ప్రజల భద్రత, ఆరోగ్య పరిరక్షణను ప్రధానంగా తీసుకుని మున్సిపాలిటిలో వేగవంతమైన చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మున్సిపాలిటి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 17 వార్డులోని చింతలచెర్వులో ప్రజలతో నిర్వహించినకార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పట్టణ ప్రగతి కొత్త దశలో సాగుతోందని అన్నారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వ్యాపారాల లైసన్స్‌లు పునఃవ్యవస్థీకరణ, పేద మహిళలకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన మార్గాన్ని అనుసరి




స్తోందని తెలిపారు. వ్యాపార సంస్థలకు ట్రేడ్ లైసెన్స్‌లు వసూలు కొనసాగుతుందని, శిధిల భవనాలకు ముందస్తు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సత్యారావు, సానిటరీ ఇన్స్‌పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎఇ తిరుమల్లయ్య, టిఎంసి శ్వేత, వార్డు అధికారి నాగార్జున, శివప్రసాద్, మాజీ కౌన్సిలర్ బైరబోయిన శ్రీను పాల్గొన్నారు.

## ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఫీజుల దోపిడీని అరికట్టాలి

**ప్రజాపక్షం/చండూరు:** ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇష్టానురీతుగా ఫీజులు వసూలు చేస్తూ ఆర్థిక దోపిడికి పాల్పడుతున్న వాటిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నల్ల మధు యాదవ్ అన్నారు. గురువారం ఆయన చండూరులో మాట్లాడుతూ కాలేజీలో ఆడ్మిషన్ తీసుకొని కళాశాలకు వెళ్లిన మొదటి రోజునే 60శాతం ఫీజు వసూలు చేసి విద్యార్థికి ఐడి నెంబర్ ఇస్తున్నారని అన్నారు. కనీస వాయిదాలు ఇవ్వకుండా విద్యార్థుల తల్లిదండ్రులను , విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తునన్నారని ఆరోపించారు. ఒక్క కాలేజీకి అనుమతి తీసుకొని పదుల సంఖ్యలో కాలేజీలు నడిపిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా కాలేజీలు పడిపిస్తున్న



ప్రైవేట్ కాలేజీలపై కఠిన చర్యలు తీసుకోసి కాలేజీల గుర్తింపును రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా జనరల్ సెక్రటరి కందుల వెంకటేష్ , జీసీ విద్యార్థి సంఘం నాయకులు శివ , గణేష్ ,చారి, వినయ్, పవన్ ,ముఖేష్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల బస్సులను తనిఖీ చేయండి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల బస్సులకు ఫిట్నెస్ తనిఖీలు నిర్వహించాలని కోరుతూ మిర్యాలగూడ ఆర్డీవోకు బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు గురువారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ మాట్లాడుతూ మిర్యాలగూడలో కొన్ని స్కూల్ బస్సులు ఫిట్నెస్‌కు అనుకూలంగా లేవని, కాలం చెల్లిపోయిన బస్సులను వినియోగిస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, అలాంటి బస్సులను తక్షణమే సీజ్ చేయాలని అన్నారు. స్కూల్ బస్సు ఫీజు పేరిట విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలను వసూలు చేస్తూ ఫిట్నెస్ లేని బస్సులను వినియోగిస్తున్నారని ఆరోపించారు. బస్సు నడిపే డ్రైవర్లకు 60 సంవత్సరాలు పైబడిన వారిని డ్రైవర్లుగా కొనసాగించవద్దన్నారు.




అలాగే మద్యం తాగి బస్సులను నడిపే డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాళ్లపల్లి సురేష్, పరంగి సురేష్, రవినాయక్, గాదగోని మహేష్‌గౌడ్, లక్ష్మ ణ్, రాము తదితరులు పాల్గొన్నారు.



## ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలి

**ప్రజాపక్షం/చివ్వెంల:** చిన్న పిల్లలు డయేరియా బారీన పడితే వెంటనే ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని చివ్వెంల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జి.భవాని అన్నారు. గురువారం మండల స్థాయి అధికారుల టాస్క్‌పోర్స్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు అపరిశుభ్ర నీరు, ఆహారము, అపరిశుభ్ర పరిసరాల వల్ల డయేరియా వస్తుందని, ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు జింక్ మాత్రలు పంపిణీ చేయాలని సూచించారు. ప్రతి తల్లులకు, పాఠశాలలో, అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించాలన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. తహసిల్దార్ ప్రకాశ్‌రావు, మండల అభివృద్ధి అధికారి సంతోష్‌కుమార్, సిహెచ్‌వో వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ కమల, ఐసి నర్సింగ్ ఆఫీసర్ అనిత పాల్గొన్నారు.

## రామాలయం సమీపంలో బార్ అండ్ రెస్టారెంట్‌కు అనుమతి ఇవ్వొద్దు



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** పట్టణంలోని హనుమాన్‌పేటలో, సమీప రామాలయం వద్ద బార్ అండ్ రెస్టారెంట్‌కు అనుమతి ఇవ్వవద్దని కాలనీవాసులు గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పట్టణంలోని సాగర్ రోడ్డు ప్రధానమైందని, జడ్చర్ల బెంగుళూరు హైవే ఉందని, హనుమాన్‌పేటలో పెద్ద వస్త్ర విక్రయషాపులు ఉన్నాయని, ప్రస్తుతం బార్ షాపు కోసం నిర్మాణం చేయబోయే స్థలానికి దగ్గరలోనే ఆ షాపింగ్ మాల్స్ ఉన్నాయని అన్నారు. ఇలాంటి ముఖ్యమైన ఏరియాలో బార్ షాప్ ఏర్పాటు చేయడం తగదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బార్ అండ్ రెస్టారెంట్‌కు అనుమతి ఇవ్వవద్దన్నారు. వినతిపత్రం అందించిన వారిలో నీరుకంటి నారాయణ, వెంకట సుబ్బారావు, వీరయ్య తదితరులు ఉన్నారు.

## సామ సుధాకర్ రెడ్డి మృతికి నాయకుల సంతాపం

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం)** : మండలంలోని తుక్కాపురం గ్రామం పోసానికుంటకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ సుధాకర్ రెడ్డి మంగళవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతి చెందారు. వారి కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు పోతగాని మల్లేష్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, బీసీ సెల్ కట్టెకోల హన్మంతు గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చిత్తార్ల అనిల్, యాస సుభాష్ రెడ్డి, తండ శ్రీశైలం, భాషబోయిన పాపయ్య, దొంతరబోయిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





## హామీలను నెరవేర్చాలి

ప్రజాపక్షం/డిండి; కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటర మణ, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మైనోద్దీన్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లే శైలేష్‌లు అన్నారు. గురువారం సిపిఐ గోనకోల్ గ్రామశాఖ మహాసభ జరి గింది. ఈ మహాసభలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటి గ్రామశాఖ కార్యద ర్శిగా రాగం వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా కాంపల్లి లవన్, ఉజ్జిని యాదమ్మ, కోశాధికారిగా కాంపల్లి శేఖరయ్యతో పాటు 20 మంది కౌన్సిల్ సభ్యు లను ఎన్నుకున్నారు.

## పేదలకు అన్నదానం



ప్రజాపక్షం/కోదాడ: పేదలకు అన్నదాన మహా పుణ్య కార్యమని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని కుసుమ బాబు అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని సజ్జా సూర్యనారాయణ వర్ధంతి సందర్భంగా పట్టణం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ హుజూర్‌నగర్ రోడ్డులో మంచితనానికి, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా ఉండే సజ్జ సూర్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమా రుడు సజ్జ్యత్రివేది, హైమావతి గత నాలుగు సంవత్సరా లుగా సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమ న్నారు. అనంతరం పేదలకు అన్నదానం ప్రారంభించా రు. కుటుంబ సభ్యులు, నతీష్‌కుమార్, సరోజని, మోహన్‌రావు, నాగమణి పాల్గొన్నారు.

## హన్మంతు పెద్దమ్మ మృతి బాధాకరం



ప్రజాపక్షం/దేవరకొండ; దేవరకొండ పట్టణ మాజీ సర్పంచ్ దివంగత హన్మంతు చంద్రన్న సతీమని హన్మంతు పెద్దమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమా వత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం పట్టణంలో పెద్దమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూ తిని తెలిపారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపిపి సుభా ష్‌గౌడ్, బాలు, తులసిరావు తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం): మండలంలోని తుక్కా పురం గ్రామానికి చెందిన కానుగొంటి అందమ్మ అనా రోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి కెహెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు.



## ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి



ప్రజాపక్షం/సూర్యాపేట: ప్రతి ఒక్కరు తమ పిల్ల లను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జడ్పి ఉన్నత పాఠ శాలలో పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు జడ్పి హైస్కూల్ పూర్వ విద్యార్థులు గోల్డెన్ బాయ్స్ ఆధ్వర్యంలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి లక్ష రూపా యలు, రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థికి 50వేల రూపాయలు, మూడవ ర్యాంకు సాధించిన విద్యార్థికి 20వేలు నగదు బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వంలో ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా నోట్‌బుక్స్, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పిస్తు న్నట్లు చెప్పారు. అత్యంత శిక్షణ పొందిన ఉపాధ్యా యులతో ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ పద్ధతిలో బోధన అందిస్తున్నారని, పేదలు ఈ సౌకర్యాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. 202425 సంవ త్సరంలో సూర్యాపేట జడ్‌పి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. పాఠశాలలో హింది ఉపాధ్యాయు లుగా పనిచేసిన సుగుణ జ్ఞాపకార్థం వారి కుమా రులు సంతోష్, సహకార్ సంజీవ్ చేతుల మీదుగా మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని మహాలక్ష్మికి లక్ష రూపాయల నగదు ప్రశంసపత్రం, రెండవ ర్యాంకు సాధించిన సిరిప్రియకు 50వేలు సంధ్యాల రవీందర్‌రెడ్డి, మూడవ ర్యాంకు సాధించిన విద్యార్థిని కోమలికి 20వేలు కొప్పుల రవీందర్‌రెడ్డి లు వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం నగదు, ప్రశంసాపత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ పద్మ, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి



ప్రజాపక్షం/మునగాల: భూమిలేని పేద వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ బరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. గురువారం మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో జిల్లా కమిటి సమావే శంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే భూమిలేని పేదలం దరికి ఇందిరమ్మ ఆత్మీయ బరోసా పథకం ద్వారా ఏడాదికి 12వేలు అందిస్తామని చెప్పి నేటికి వాటిని అమలు చేయకపోవడం దారుణంగా ఉందన్నారు. అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో రాజకీయ జోక్యాన్ని నివారించాలన్నారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మట్టపల్లి సైదులు, కొదమగుండ్ల నగేష్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సొంపంగు జానయ్య, సైదాహుస్సేన్, నారసాని వెంకటేశ్వర్లు, జంపాల స్వరాజ్యం, గుండు సైదులు, ఆరె రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



ప్రజాపక్షం/గుండాల; ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన లభిస్తుందని తహశీల్దార్ హరికృష్ణ అన్నారు. గురువారం గుండాల మండలంలోని బండకొత్త పల్లి గ్రామంలోని ప్రాథ మిక పాఠశాలను తహశీల్దార్ హరికృష్ణ సందర్శిం చారు. ఈసందర్భంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగడం పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేస్తూ విద్యార్థుల సంఖ్యకు కృషి చేసిన ఉపాధ్యాయు లకు, గ్రామస్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థు లకు నాణ్యమైన బోధనలో పాటు మౌలిక సదుపా యాలు, మధ్యాహ్న భోజన సదుపాయాలు కల్పిం చడం జరుగుతుందని అన్నారు. పాఠశాలలో అనుభ వజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఏఏపిసిచైర్మన్ సోమలక్ష్మి, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఉపేందర్, అంగన్‌వాడీ టీచర్ విక్టోరియా, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టా భూమిలో రాళ్లు పోసిన వారిపై చర్యలు తీసుకోవాలి




ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : తమ పట్ట భూమిలో రాత్రికి రాత్రే బండరాళ్లు వేసి ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధితురాలు ఉడతల పార్వతమ్మ కోరారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కనగల్ మండలం రేగట్ట గ్రామంలో సర్వేనెంబర్ 140 నుండి 158 సర్వే నెంబర్లు గత 40 సంవత్సరాలుగా భూమిని సాగు చేస్తూ జీవనం కొన సాగిస్తున్నారని తెలిపారు. గత ఏడు సంవత్సరాల క్రితం తన పక్క పట్టాదారైన గుంటకాడి ఈదయ్య భూమికి బాట లేనందున తన భూమిలో నుంచి నాలుగు గంటలు భూమి ఇవ్వాలని ఈ భూమి బదులు భూమి ఇస్తామని చెప్పి తమతో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. అయితే ఈదయ్య తన భూమిని అమ్మకానికి పెట్టడం జరిగిందని దానికి బాట లేనందు న అమ్మకం దారుడు, కొనుగోలుదా రుడు ఇద్దరు కలిసి నన్ను నమ్మించి మా భూమిలో బాట ఇవ్వాలని నాతో సంతకం పెట్టించుకుని మోసం చేశారని తెలిపారు. తమ భూమిలో రాళ్లు పోసి ఇబ్బందులకు గురి చేస్తూ బెదిరిస్తున్నారని ఇట్టి విషయంపై రెవెన్యూ పోలీస్ అధికారులను సంప్రదిం చగా తమకు ఎలాంటి న్యాయం జరగలేదని ఇప్పటి కైనా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయా లని కోరారు.



## సిపిఐ మండల మహాసభను జయప్రదం చేయండి

ప్రజాపక్షం/ఆత్మకూర్(యం): జూన్ 25న జరిగే భారత కమ్యూ నిస్టు పార్టీ ఆత్మకూర్(యం) మండల 13వ మహాసభను జయ ప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యా లు, మండల కార్యదర్శి పొరుపాక వెంకటేశం కోరారు. గురువారం మండల కేంద్రంలో మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేదల పక్షాన ఉండి పేదల సమస్యల కోసం పోరాటం చేస్తుందన్నారు. మండల పరిధిలోని బునాదికాలువ పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించా లని, మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని, 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేసి 24 గంటల సేవలు అందించాలని కోరారు. మండల కేంద్రంలో మినీ స్టేడియం మంజూరు చేయాలని, రాయిపల్లి, మొరిపిరాల, కొరటికల్, రహీం ఖాన్ పేట, కూరెళ్ళ బిక్కేరు వాగులపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల న్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేషం, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జెల్లి రాములు, జక్కా దయాకర్ రెడ్డి, సోలిపురం లింగా రెడ్డి, కసరబోయిన సత్తయ్య, బొబ్బల లాల్ రెడ్డి, కల్వల నర్సయ్య, సిపిఐ మండల నాయకులు సుల్తాన్ పురుషోత్తం, అంబోజు రాములు, జెల్లి వజ్రమ్మ, మజ్జిగ నరసయ్య, బుర్ర ప్రవీణ్ తదిత రులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : మండల వ్యాప్తంగా హెచ్ఎం డిఏ నిధులతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేడు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఆయన పర్య టనలో పోచంపల్లి పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు హస్తినాపురం, యస్సీ కాలనీ, ఇందిరానగర్, 10వ వార్డు, 9వ వార్డు, 13వ వార్డు, పద్మానగర్ వార్డులలో హెచ్ఎండిఏ రూ 7.9 నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. పోచం పల్లి మండలంలోని గ్రామాలకు హెచ్ఎండిఏ నిధులతో మంజూరైన రూ 9.10కోట్ల తో పలు అభివృద్ధి పనులకు యంపిడీవో కార్యా లయం నందు శంకుస్థాపన చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 12:00గం.లకు బాలాజీ ఫంక్షన్ హాల్ లో సమావేశానంతరం మధ్యాహ్నం మండలంలోని శివారెడ్డి గూడెం, ఇంద్రియాల, పెద్దరా వులపల్లి, కప్రాయిపల్లి, జూలూరు గ్రామాలలో హెచ్ఎండిఏ నిధు లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు.

## అభివృద్ధి, సంక్షేమం మోదీ నైజం

ప్రజాపక్షం/డిండి; కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మోదీ నాయ కత్వంలో 11 సంవత్సరాల పరిపాలనలో భారత దేశం అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆదర్శప్రాయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్ అన్నారు. గురువారం డిండి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు సింకార్ సైదాజీ అధ్యక్ష తన మండల సంకల్ప సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దే శించి లాలునాయక్ మాట్లాడుతూ మోదీ సుపరిపాలనలో భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, ఆర్థిక వ్యవస్థలో నాల్గవ స్థానంలో నిలిపారన్నారు. ఈ సమావేశానికి జిల్లా ఉపాధ్య క్షులు వానం నరేందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, జైపాల్, రమేష్, మాజీ ఎంపిటిసి రాధిక, కందుకూరు మాజీ సర్పంచ్ మౌనిక, జిల్లా కౌన్సిల్ సభ్యులు అంజి, రామకృష్ణ, ఆంజనేయులు, రమేష్, సాయి, రాఘవేంద్ర, అమృత్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

**ప్రజాపక్షం /నిడమనూరు:** ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్యార్థిందించడం జరుగుతుందని ఎంఈఓ లావూరి వెంకన్న అన్నారు, గురువారం మండల పరిధి జంగాలవారిగూడెంలో విద్యార్థులకు యూనిఫామ్ టై బెల్టులను అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు బోధించడంతోపాటు పాఠశాలలు నోటు పుస్తకాలు పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజన సౌకర్యం లాంటి వసతులు కల్పించడం జరుగుతుందని వీటిని విద్యార్థులు, వారి తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు వి రాములు, ప్రధానోపాధ్యాయుడు రవి, ఉపాధ్యాయులు ప్రతాప్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## 812 మంది పిల్లలు అంగన్‌వాడీల్లో చేరారు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** నెల 12 నుంచి 17వరకు నిర్వహించిన అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమం వల్ల సుమారు 812 మంది పిల్లలు అంగన్‌వాడి కేంద్రాల్లో చేరారని సీడీపీవో మమత గురువారం తెలిపారు. మూడేండ్లు పూర్తయిన బాలికలు 279 మంది, బాలలు 587 మంది, నాలుగేండ్లు పూర్తయిన బాలికలు 104, బాలలు 205, అదేవిధంగా మూడేండ్లు పూర్తి చేసుకున్న 568 మంది బాలికలు, 653 మంది బాలలు మొత్తం 1221 మంది, నాలుగేండ్లు పూర్తయిన 522 మంది బాలికలు, 528 మంది బాలురు మొత్తం 1050 మంది అంగనాడిల్లో కొనసాగుతున్నారని అన్నారు. అంగన్‌వాడిల్లో పిల్లలకు, గర్భినీలకు, బాలింతలు, కిశోర బాలికలకు జరుగుతున్న లబ్ధి గురించి ప్రచారం చేసి అంగన్‌వాడిలను బలోపేతం చేస్తామన్నారు.

## మన చేతిలోనే మన ఆరోగ్యం : మాదగోని

**ప్రజాపక్షం/చండూరు:** మన చేతిలోనే మన ఆరోగ్యం ఉంటుందని అది మోగాతోనే సాధ్యం అవుతుందని బిజెపి నల్లగొండ జిల్లా నాయకులు మాదగోని నాగార్జున అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యువకులు , సీనియర్ సిటిజన్స్ , మహిళలతో కలిసి ఆయన యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రజలందరూ ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. యోగా నిత్య జీవితంలో భాగం కావాలని తెలిపారు. యోగా అభ్యసన ద్వారా మన జీవనశైలిని మార్చుకోవచ్చునని అన్నారు.



## త్రిఫ్ట్ ఫండ్ పథకం గడువు పొడిగించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** అర్హులైన ప్రతి పేద నేత కార్మికుని త్రిఫ్ట్ ఫండ్ పథకంలో చేరేందుకు నెల రోజుల పాటు గడువు పొడిగించాలని బిఆర్ఎ స్ పట్టణ అధ్యక్షుడు భోనగిరి దేవేందర్, సీనియర్ నాయకుడు రావుల శ్రీనివాస్ రెడ్డి లు జౌళీశాఖ అధికారులను కోరారు.త్రిఫ్ట్ ఫండ్ పథకంలో చేరేందుకు నేతన్నలకు గడువు పొడిగించాలని కోరుతూ బిఆర్ ఎస్ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ జౌళీశాఖ సహాయ సంచాలకులు ద్వారక్ కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పద్మశాలి నేత కార్మికుల అభివృద్ధి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినతెలంగాణ నేతన్నల అభివృద్ధి పథకమైన త్రిఫ్ట్ ఫండ్ పథకం కొరకు దరఖాస్తు చేసుకునే గడువు నేటితో ముగిసి పోతుందని, జిల్లా వ్యాప్తంగా దాదాపు 15 వేల మంది పేద నేత కార్మికుల భవిష్యత్ ని దృష్టిలో పెట్టుకుని నెల రోజుల పాటు గడువు పెంచాలని కోరారు. అదేవిధంగా నూతన బ్యాంకు ఎకౌంట్లు తీసుకునేందుకు బ్యాంకు వారి అనేక షరతులతో పేద కార్మికులు బ్యాంకుల ముందు పడిగాపులు కాస్తూ తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో చెరుపల్లి జయప్రకాష్, గంజి రాజేందర్ జెల్ల శ్రీను, గంజి లక్ష్మీనారాయణ, మూఢ వేణు, మిర్యాల కిరణ్ పద్మశాలి కార్మికులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**ప్రజాపక్షం /తిరుమలగిరి సాగర్:** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ద్యేయంగా పనిచేస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేతావత్ నగేష్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని సుంకుశాల తండా గ్రామంలో సీఎం చిత్రపటానికి గిరిజనులతో కలిసి పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో రైతుల పంట సాగు కోసం ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి 6000 చొప్పున రైతు భరోసా ఇవ్వడం పై కాంగ్రెస్ పార్టీ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా రైతుల సంక్షేమానికి, పంటల సాగుకు మద్దతుగా ఖరీఫ్ సీజన్కు ముందే రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ, రైతు భరోసా, పంటలకు బోనస్ అందజేయడంతో పాటు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను కాంగ్రెస్ అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కే. తావు నాయక్, రమావత్ జబ్బర్ నాయక్, రమావత్ సూర్య నాయక్, దశరథ, సీతారాం, పాల్తి బిచ్యా నాయక్, సోనాలి, ద్వాలి, చాంది భాయ్, బుజ్జి బాయ్, రమావత్ చందు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పచ్చిమట్ల చేయూత



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలంలోని చందుపట్ల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ అండగా నిలిచారు. గ్రామానికి చెందిన గుర్రం రామచంద్రయ్య కుమారుడు గుర్రం బిక్షపతి (45) ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ చేయూత నివ్వాలని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి ఇద్దరి కుమార్తెల చదువులకు సంబంధించి స్కూల్ ఫీజులు, బుక్స్ చెల్లించేందుకు హామీ ఇచ్చారు. అదే విదంగా చిన్న కుమార్తెకి మిగతా 3 సంవత్సరముల ఫీజు అనగా (10th క్లాస్ వరకు) గూడా కడతానని హామీ ఇచ్చినాడు. ఇచ్చిన హామీ మేరకు బుధవారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని ఇండియా మిషన్ హై స్కూల్ యాజమాన్యానికి రూ.60000 చెల్లించి ఆ నిరుపేద కుటుంబానికి ఆసరాగా నిలిచారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల మాజీ సర్పంచ్ వల్లందాస్ ఆదినారాయణ, బింగి బిక్షపతి పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు, చింతకింది శ్రీధర్ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి, బింగి వైకుంఠం పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, కస్తూరి బిక్షపతిపద్మశాలి సంఘం చేనేత జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీచందుపట్ల గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల వెంకటేష్, చిన్నం వెంకటేష్, జమ్ముల కుమార్ యూత్ మండల కార్యదర్శి, గుర్రం చిన్న పుల్లయ్య, గుర్రం జనార్ధన్, గుర్రం బిక్షపతి, మాజీ వార్డు మెంబర్ గుర్రం శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నీర్ రాములు, వేముల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెక్కు అందజేత

**ప్రజాపక్షం/చండూరు:** మండల పరిధిలోని శిర్ధపల్లికి గ్రామానికి చెందిన సాయం అండాలుకు మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి గురువారం లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు , మాజీ సర్పంచ్ బొమ్మరబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చొరవతో గ్రామాలకు హెచ్ఎండిఏ నిధులు మంజూరు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో భువనగిరి మండలంలోని పలు గ్రామాలకు తొమ్మిది కోట్ల 50 లక్షలతో మండలంలో పలు గ్రామాలకు సిసి రోడ్ల నిర్మాణం మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడం జరిగిందని భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం తెలిపారు. ఇట్టి అభివృద్ధి పనులకు గాను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గ్రామాలను సందర్శించి శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరుగుచున్నది. ఈ నెల 21న ఉదయం నుండి గ్రామాలలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు.

## రాష్ట్రానికి లక్ష ఇండ్లను మంజూరు చేసిన కేంద్రం




**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం లక్ష ఇండ్లను మంజూరు చేసిందని, ఒక్కో ఇంటికి 2 లక్షల 75 వేల రూపాయలు కేటాయించిన ఘనత కేంద్ర ప్రభుత్వానిది అని, బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్‌లు అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం బిల్యా నాయక్ తండలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన పూర్తయిన సందర్భంగా వికసిత్ భారత్ అమృతకాలం రచ్చబండ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు ఎక్కువగా ఉన్నందున నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒక లక్ష ఇండ్లను తెలంగాణకు కేంద్రం మంజూరు చేసిందని, వాటినే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్లు ఇచ్చినట్లు ప్రగల్బాలు పలుకుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జ్ బానోతు నరేందర్ నాయక్, నాయకులు భూక్య నరేష్ నాయక్ కిషన్ నాయక్, మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర నాయకులు ఏసి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, చిరిగే శ్రీనివాస్, తార్య నాయక్, మాలోతు వినోద్ నాయక్, బానోతు శత్రు నాయక్, మాలోతుర రమేష్ నాయక్, రాము నాయక్ పాల్గొన్నారు.

## భూ సమస్యలపై దరఖాస్తులు

**ప్రజాపక్షం/ఉండవెల్లి:** భూ సమస్యలపై రైతులు దరఖాస్తులు చేసుకుంటున్నాట్లు అలంపూరు తహసీల్దార్ మంజుల ఒక ప్రకటన తెలిపారు. గురువారం అల్లంపూర్ మున్సిపాలిటీ పరిధిలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సమస్యనున్న ప్రతి రైతు ఫిర్యాదు చేసుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నతాధికారుల ఆదేశాలు ఇవ్వడంతో అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలో 34 దరఖాస్తులు రై తులు అందజేసినట్లు వారు తెలిపారు. 20 తేదీ నాడు శుక్రవారం ఉదయం 9 గంటలకు మండల పరిధిలోని క్యాతురు గ్రామంలో గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహింస్తున్నట్లు అధికారి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వేణుగోపాల్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రెవెన్యూ సిబ్బంది తదితరులు రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదినం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఏఐసీసీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను పట్టణంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో, బాలికల ఉన్నత పాఠశాలలో, బకల్‌వాడి పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్ అందించారు. అదేవిధంగా ఏరియా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాహుల్‌గాంధీ ఇలాంటి జన్మదిన వేడుకలను మరిన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ నిడమనూరు:** ఏఐసిసి మాజీ అధ్యక్షుడు కాంగ్రెస్ దగ్గర నేత రాహుల్ గాంధీ జయంతి వేడుకలను గురువారం మండల పరిధి ముప్పారం లో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు, ఈ కార్యక్రమంలో టిపీసీసీ డెలిగేట్ సభ్యుడు ముంగి శివ మారయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు ఆలంపల్లి మైసయ్య,శ్రీను, నరసింహా,వెంకట్ రమణ, సైదయ్య, ప్రసాద్,శ్రీను, గంగాధర్, రవి, మల్లప, పరమేష్, శంకర్,శ్రీను, పాపయ్య,శ్రీను, చిన్న లింగయ్య, యా దయ్య,శంకర్, యాదగిరి,అశోక్,సైదయ్య,జానయ్య పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/వేములపల్లి:** కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలను వేములపల్లి ప్రభుత్వాసుపత్రిలో గురువారం పుట్టల పెద్ద వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చక్కని సత్యం,ఎన్ఎస్ యుఐ లీడర్ వినోద్, దైద గిరి, చంటి వెంకన్న,శ్రీనివాస్, సమాధానం, శీను, రవి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్‌గాంధీ అని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఏఐసిసి అగ్ర నాయకుడు, ప్రతిపక్ష నాయకులు రాహు



ల్‌గాంధీ జన్మదిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని డిసిసి కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు మహ్మద్ అంజద్‌అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు మార్కెట్ కమిటి డైరెక్టర్లు, మహిళ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రాహుల్‌గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు రాహుల్‌గాంధీ ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగెట్ చింతకుంట్ల లక్ష్మినారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ పార సీతయ్య, కందుల కోటేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాసరావు, గంధం యాదగిరి, సైదానాయక్, రహీం, అజీమ్, బాగ్దాద్, తెప్పని శ్రీను, పాశం శ్రీనివాసరావు, నజీర్, సూర్యనారాయణ, బజాన్, మస్తాన్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను మండల కేంద్రంలోని చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఒకరినోకరు తినిపిం



చుకొని, పండ్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో టిపిసిసి మెంబర్ డా. వేణుధర్‌రెడ్డి, పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎంఎ. సిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ నాయిని మాధవ రెడ్డి, మాజీ ఎంపిపి, వైస్ ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, కాసర్ల వెంకటేశ్వర్లు, యువజన అధ్యక్షుడు మంగ్యానాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదు



లు, పసునూరి యుగేందర్‌రెడ్డి, మాడ్గుల యాదగిరి, రమావత్‌రాజు, పెద్దిశెట్టి సుధాకర్, గంధం సురేష్, లాలునాయక్, ఇస్లావత్ సురేష్, నీలం శ్రీనివాస్‌యాదవ్, వరికుప్పల శ్రీను, నందీశ్వర్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి



జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలు అందరితో సంబరాలు చేసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** దేశ ప్రజల స్థితిగతులను తెలుసుకునేందుకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడోయాత్ర ఫలితంగానే నేడు కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం కుల గణనను చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రముఖ వైద్యులు ఊర రామ్మూర్తియాదవ్ అన్నారు. గురువారం రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను పురష్కరించుకుని రోగులకు, పండ్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి రాహుల్‌గాంధీ సూచనతో చేపట్టిన కుల గణనతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు ఊర గాయత్రియాదవ్, జ్యోతి, కరుణాకర్, తండు శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ;** భావి భారత ప్రధాని లోక సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా గురువారం మండలంలోని మైనంపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్‌ను స్థానిక మాజీ ఎంపిటిసి యువజన కాంగ్రెస్ నేతలు కొర్ర గౌతమి రాంసింగ్ నాయక్ ఎంఎల్ఏ బాలునాయక్ సూచనతో విద్యార్థులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకట్, ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి, జగదీష్, పంచాయతీ కార్యదర్శి అంబేద్కర్, అంగన్‌వాడీ టీచర్ కమలమ్మ, గ్రామస్థులు లాలయ్య, సత్తయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ నూతన ఎస్ఐగా ముత్తయ్య



**ప్రజాపక్షం/నందికొండ:** విజయపురి టౌన్ నూతన ఎస్ఐగా ముత్తయ్య నాగార్జునసాగర్‌కు బదిలీపై రానున్నారు.హుజూనగర్ లో పనిచేస్తున్న ముత్తయ్య నాగార్జున సాగర్‌కు బదిలీపై రాగా ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ సంపత్ గౌడ్ నల్లగొండ విఆర్ కు అటాచ్ చేస్తూ ఐజి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు.

## అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు ఇవ్వాలి



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలములోని ఖుదా బాక్స్ పల్లి గ్రామములో ప్రభుత్వము ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసింది. ఇండ్లు లేని నిరుపేదలు గుడిసెలలో జీవితము కొనసాగిస్తున్నారు. గత 10 సంవత్సరాలుగా ఎదురుచూసి కాంగ్రెస్ ప్రభుత్వములోనైనా నిరుపేదలకు జరుగుతుందని ఆశపడి బంగపడుతున్నాము. ఇందిరమ్మ పథకములో జరిగిన అక్రమ కేటాయింపులపై ఫిర్యాదు ఇస్తూ అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు ఇచ్చే విధంగా చూడాలని కుదా బాక్స్ పల్లి గ్రామ సిపిఐ కార్యదర్శి యాదయ్య, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిల్లా మహేందర్ ఏఐవైఎఫ్ సహాయ కార్యదర్శి పొట్ట అశోక్, యాదగిరి, శిరసాల నరసింహ, సిరిపంగి శ్రీనివాస్, గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సి జి మున్నయ్యకు వినతి పత్రం అందజేశారు.

## సర్కార్ బడిలోనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు యాదయ్య పిల్లలు చేరిక

**ప్రజాపక్షం/పెద్దఆడిశర్లపల్లి:** ప్రభుత్వ పథకాలను ఉచితంగా పొందుతూ సర్కార్ బడిని చిన్నచూపు చూస్తూ తమ పిల్లలను పంపకుండా గొప్పలకు పోతూ వేల రూపాయలను ఖర్చు చేస్తూ ప్రైవేటు పాఠశాలకు పంపుతున్న తల్లిదండ్రులకు పలువురికి ఆదర్శ ప్రాయుడిగా నిలిచ్చాడు ఓ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కురుమిళ్ళ యాదయ్య తనకు ఉన్న ఇద్దరు పిల్లలను మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాలలో చేర్పించాడు.కుమార్తె ప్రశస్తలేఖన కుమారుడు జోసెఫ్ అభిషేకులను ఐదు మరియు ఒకటవ తరగతిలో చేర్పించడం జరిగింది.ప్రాథమిక పాఠశాల తరఫున పిఎపల్లి ప్రధానోపాధ్యాయులు రవీందర్ నాయక్ మరియు ఉపాధ్యాయ బృందం యాదయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు జంగా శ్రీనివాసరావు , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మతోన్మాదానికి ప్రత్యామ్నాయం కమ్యూనిజం

**సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం**





**ప్రజాపక్షం/కొణిజర్ల :** బిజేపి దాని అనుబంధసంస్థ అయిన ఆర్‌ఎస్ఎస్ అవలంబిస్తున్న మతోన్మాదానికి కమ్యూనిజం మాత్రమే ప్రత్యామ్నాయం అవుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. కొణిజర్లలో గురువారం దొండపాటిభవన్‌లో తోటపల్లి సీతారాములు, చింతల ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన గ్రామశాఖ మహాసభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో పేద ధనిక తేడాలేకుండా ఎంతో బాద్యతతో సేవలందిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరంచేస్తు మోడి ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేస్తోందని ఆయన విమర్శించారు. భారత దేశ ప్రజలు కష్టంతో దేశంలో అనేక సంవత్సరాలుగా నిర్మించబడిన ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఎల్ఐసి, రైల్వే, విమాన విశాఖ ఉక్కు లాంటి లాభాల్లో నడిచే దిగ్గజ సంస్థలను ప్రయివేటు పెట్టుబడిదారులకు అప్పనంగా కట్టబెట్టాలని చూస్తున్నారని అటువంటి చర్యలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా దేశంలోని విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు బిజెపి ప్రభుత్వం దోచిపెడుతుంని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో నక్సలైట్లను చంపుతున్నారని నక్సలైట్లుకూడా భారతదేశ పౌరులేనని అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులతో చర్చలు జరుపుతామన్న బిజెపి ప్రభుత్వం నక్సలైట్లుతో చర్చలు జరపకుండా చంపేయడం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని అని అన్నారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు మాట్లాడుతు స్థానిక సంస్థల్లో సిపిఐ ప్రజాప్రతినిధులు గెలిపించుకొని బలం పెంచుకుంటేనే పేదప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అందుకు తగిన విధంగా ఇప్పటినుంచే ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. 2004 లో పార్లమెంట్‌లో కమ్యూనిస్టుల ఎంపిల బలం ఉండటంవల్లనే ఉపాధిహామి, అటవీ హక్కుల, సమాచార హక్కు చట్టాలు తీసుకురావడం సాధ్యపడిందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితర్వాత టిఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మర్చిందని అన్నారు. పేదవాడికి ఇండ్లు ఇవ్వడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడంవల్లే నిరుపేద కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మహాసభలో తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు, సిపిఐ సీనియర్ నాయకులు బండారు పుల్లయ్య, బండారు వెంకన్న, కడప బాబు, కోయిన్న వెంకయ్య, గొడ్డుగొర్ల రాంబాబు, గొడ్డుగొర్ల శ్రీను, కాల్వకట్ల ప్రసాద్, తండు సోమయ్య, నరసింహారావు, బొమ్మకంటి సురేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొణిజర్ల గ్రామశాఖ క్యాదర్శిగా స్వర్ణ రమేష్; సహాయ కార్యదర్శిగా తోటపల్లి సీతారాములు, చింతల ఆదినారాయణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** వైరాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు అధ్యక్షతన రాహుల్‌గాంధి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ మున్సిపాల్ చైర్మన్ జైపాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, మచ్చా బుజ్జి, పొదిలి హరినాథ్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, పాలేటి నర్సింహారావు, వీరంశెట్టి సీతారాములు, శ్రీరామనేని తిరుపతిరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, దార్న రాజశేఖర్, బొర్రా గోవిందరావు, పువ్వాళ్ళ రాము, సూర్యదేవర శ్రీధర్, కర్నాటి హనుమంతరావు, కొల్లి రమేష్, పమ్మి వెంకయ్య, కాకాటి ఏసు, వైరా అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/వైరా:** సైనో విట క్రాప్ సైన్స్ లిమిటెడ్ అనే వ్యవసాయ సంబంధిత కొత్తగా కలుపు మందులు , పురుగు మదులు, తెగుళ్ల మందులు వాటి వాడుక విషయంలో అవగాహన కలిగించి వైరా మండలం పినపాక గ్రామంలో రైతు సదస్సు నిర్వహించారు. బెట్ట వాతావరణం ఉండుట వలన సాలు పత్తి వేసిన రైతులు గుంటకల్‌లో సాలు మధ్యన పాటు చేయడం వలన కలుపు నివారణతో పాటు రసం పీల్చే పురుగులను నివారించవచ్చును. బోదే పత్తి వేసిన రైతులు సాలు మధ్యలో కలుపు మందులు కొట్టుటకు ఇన్విక్స్ లేక హారిగీస్ కలుపు మందును వాడటం వలన పత్తి పంటల్లో కలుపు నివారించవచ్చును. సైనో విట కంపెనీ ప్రతినిధులు డి.ప్రశాంత్, ఎండి అప్రోజో జెడ్ఎం రాజీవ్‌రెడ్డి, తావూరియా, ఏఎస్ఎం పాల్గొని పంట దశ నాలుగు నుండి ఆరు ఆకుల దశలో మందు వాడుట వలన మంచి పనితనం అధికంగా ఉంటుందని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు.

# మహిళా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**-కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతరావు**





**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** మహిళల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతరావు తెలిపారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జిల్లా మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటీవ్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షురాలు సునీతరావు హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపు చూసిందన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తోడ్పాటు నందిస్తుందన్నారు. జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళలు ధైర్యంగా ఆత్మగౌరవంతో బతకవచ్చునన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళలపై ఎన్నో దాడులు, అవమానాలు చూశామన్నారు. మహిళల పేరు మీదే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. అనంతరం రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఖమ్మం నగరంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్త గుంటి భవాని ఇంటి వద్ద సన్న బియ్యంతో వండిన అన్నాన్ని తిన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుంపా రూప, ప్రధాన కార్యదర్శి జాను, కార్యదర్శి కుమారి, భద్రాద్రి కొత్తగూడెం కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, దామా స్వరూప, బిక్కసాని స్వరూప, దేవత దివ్య, కొత్తపల్లి పుష్ప, చంద్రిక, అన్నపూర్ణ, సుగుణ, ప్రతిభా రెడ్డి, లక్ష్మి , నీలవేణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు సమయం.. పాఠశాలకు పయనం..!



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని పుస్తకాల దుకాణాలలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో రద్దీ పెరిగింది. పాఠశాలలు నడుస్తుండటంతో పిల్లలు బడుల బాట పట్టడంతో పుస్తకాలు దుకాణాలు వద్ద పాఠశాల ఏకరూప దుస్తులు, బూట్లు, స్కూల్ బ్యాగ్‌లు, పాఠ్య పుస్తకాలు, రాత పుస్తకాలు కొనుగోళ్లలో నిమఘ్నమయ్యారు. ఈ మేరకు కొన్ని రోజుల నుంచి దుకాణాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ఇదే అదునుగా ధరలకు అనుగుణంగా ఎంతైనా తప్పదనే ఉద్దేశం మీద తల్లిదండ్రులు పుస్తకాలను, పెన్సిళ్లను, పెన్నులు విద్యార్థులకు కావలసిన సామాగ్రిని కొని పాఠశాలకు పంపిస్తున్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఏఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. డా.మట్టా రాహుల్ జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పట్టుదల, ఓపిక ఎంతో మందికి స్ఫూర్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు, చల్లగుళ్ళ నరసింహారావు, సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, ఎన్ ఎస్ యు ఐ నాయుకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాకలపాటికి ఘన నివాళి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన పాకలపాటి సీతారాం ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు గురువారం సీతారాం నివాసానికి చేరుకుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మువ్వా వెంట కొత్తూరు కోటేశ్వర రావు, దొడ్డా రాజేంద్రప్రసాద్ (అమ్ములు), దొడ్డా కిషోర్, మట్టా ప్రసాద్, మానస నాని, బాల పుల్లయ్య, దొడ్డా శంకర్‌రావు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని రఘునాథపాలెం మండల విద్యాశాఖాధికారి రాములు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆయన కోరారు. గురువారం మండల పరిధిలోని వేపకుంట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందించే నోటు పుస్తకాలతో పాటు మాజీ సర్పంచ్ రమేష్ సహకారంతో సమకూర్చిన సామాగ్రిని ఎంఈవో రాములు చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటుకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. సుశిక్షుతులైన ఉపాధ్యాయులచే బోధన చేపడుతున్నామన్నారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని, ఉదయం రాగి జావ, వారంలో మూడు రోజులు కోడిగుడ్లు వంటి సదుపాయాలు కూడా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ వేపకుంట్ల లోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి 10 వరకు విద్యా బోధన ఉందన్నారు. విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పారుపల్లి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు అబ్దుల్ జబ్బార్, శ్రీకాంత్, ఏఏపిసి చైర్మన్ చెన్నా రేణుక, సర్వీస్ పర్సన్స్ అలివేలు, మధ్యాహ్న భోజన వర్కర్లు మణెమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించిన కమిషనర్




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మం నగరంలో పలు ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న డ్రైన్ పనులను ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు. గురువారం ఖమ్మం నగరంలోని ఇల్లందు క్రాస్ రోడ్డు ఐటి హబ్ వద్ద , అల్లిపురం రోడ్డులో నిర్మాణంలో ఉన్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను కమిషనర్ అభిషేక్ అగస్త్య ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. డ్రైన్ పనుల పురోగతిని సమీక్షించారు. డ్రైన్ నిర్మాణానికి ఉపయోగిస్తున్న మెటీరియల్, నాణ్యత, డిజైన్ తదితర వాటిని అధికారులు కమిషనర్‌కు వివరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డ్రైన్ నిర్మాణ పనులు క్రమబద్ధంగా సాగాలన్నారు. ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిర్మాణ ప్రాంతంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.